ముడా ప్రణాళికతో జిల్లా అభివృద్ధిలో

## భాగస్వామ్యం అవుతాం..



**ముడా చైర్మన్ మట్టా ప్రసాద్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మచిలీపట్నం అభివృద్ధికి ఒక ఉమ్మడి ప్రణాళికను తయారు చేసుకుని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక వరలక్ష్మి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గల మచిలీపట్నం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ (ముడా) కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన మచిలీపట్నం 2

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 30 నవంబర్ 2024
పేజీలు 8

# జూన్ నాటికి ఏ.కొండూరుకు సురక్షిత కృష్ణాజలాలు

**▪ కిడ్నీ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు ▪ వ్యాధి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఏ.కొండూరు, నవంబర్ 29, మేజర్ న్యూస్:** మండలంలోని కిడ్నీ వ్యాధుల ప్రభావిత 38 గ్రామాల ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన సురక్షిత కృష్ణా జలాలను రానున్న జూన్ నాటికి అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఏ కొండూరు పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధుల నివారించేందుకు 50 కోట్లతో రెడ్డిగూడెం మండలం కుదప గ్రామం వద్ద జరుగుతున్న రక్షిత తాగునీటి రిజర్వాయర్ పైప్‌లైన్ పనులను 2



## విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

**ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి**

**సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టండి**

**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

**ఏ.కొండూరు, నవంబర్ 29. మేజర్ న్యూస్ :** విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా బోధన అందించి ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేలా కృషిచేయాలని, సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత డా. లక్ష్మీశ తొలి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, అధికారులతో కలిసి ఎ.కొండూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను మిగతా 2లో...

## పెన్షన్ పంపిణీ నేడే..

8లో





## పట్టాలిచ్చారు స్థలాలు మరిచారు

వివరాలు 8లో

ధాన్యం సేకరణ నేపథ్యంలో..

## రైస్ మిల్లులు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం సేకరణ జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలోని పలు మిల్లులు, రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ బందరు మండలంలోని సుల్తాన్ నగరంలో సీతారామాంజనేయ రైస్ మిల్లును తనిఖీ చేశారు. అదేవిధంగా ఎస్ ఎన్ గొల్లపాలెంలో రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యంలోని తేమ శాతాన్ని కొలిచి నమోదు చేయడం, ట్రక్ షీట్ జనరేషన్, ధాన్యాన్ని వాహనంలో మిల్లుకు మిగతా 2లో

# పాశ్చాత్య దేశాలకు ఎగినా తెలుగు సంప్రదాయాలను వీడని తెలుగు మహిళలు



గుజరాత్ రాష్ట్రంలోని భరూచ్ లో కార్తీక దీపాలు వెలిగించి పరమేశ్వరుని సేవలో ఎస్.ఎస్.ఆర్. పెద్ద కోడలు శ్రీధరమల్లె శుభా ప్రవీణ ఆమె అనుచరులు.



కార్తీక దీపాలు వెలిగించిన అంపేరాయని కనక దుర్గ, చి. జై ధన్విన్, ఆమె అత్తగారు విజయలక్ష్మి.



అమెరికా డల్లాస్‌లో ఎస్.ఎస్.ఆర్.కుమార్తె అంపేరాయని కనక దుర్గ, మనవడు చి.జై ధన్విన్

## ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. బంధువులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విదేశాలకు వెళ్ళిన వారు కొందరు భారత దేశం సంప్రదాయాలను వీడి ప్రాశ్చాత్య మోజులో పడి తమ ఉనికిని కోల్పోతున్నారు. అయితే అందుకు భిన్నంగా ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయుడు ఎస్.ఎస్. ఆర్. ఆంజనేయులు కుటుంబ సభ్యులు ఆధ్యాత్మిక సేవలో కొనసాగుతున్నారు. ఆయన కుమార్తె, పెద్ద కుమారుడు తెలుగు రాష్ట్రాలలో వుండటం లేదు. ఉద్యోగ రీత్యా దూర ప్రాంతాలకు వెళ్ళారు. ఎస్.ఎస్.ఆర్. కుమార్తె ఆంపేరాయన కనక దుర్గ, ఆమె భర్త ఉమా కార్తీక్ అమెరికాలోని డల్లాస్ లో వుంటున్నారు. అమెరికన్ గవర్నమెంట్ ఆయనకు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇవ్వడం విశేషం. అలాగే ఎస్.ఎస్. ఆర్. పెద్ద కుమారుడు శ్రీధర మల్లె రవి వెంకట నారాయణ గుజరాత్ రాష్ట్రంలో ఫార్మా కంపెనీలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. అమెరికాలో ఉన్న కుమార్తె, గుజరాత్ లో వున్న ఆయన కుమారుడు తరచూ తెలుగు వారిని సమీకరించి మన సంప్రదాయానికి అనుగుణంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈరోజు అనగా శుక్రవారం కార్తీక మాసం, "మాస శివరాత్రి" పర్వదినం సందర్భంగా వారు ప్రదోషకాలంలో కార్తీక దీపాలు వెలిగించి మన సంప్రదాయాన్ని చాటుకున్నారు. ఇలా వుండగా కృష్ణా జిల్లా బంటుమిల్లి శ్రీ కనక దుర్గ ఆలయ సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు తరచూ కనక దుర్గమ్మ సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. వారు ఇతర ప్రాంతాలకు వెళ్ళిన సమయంలో వారి మనవడు వారసుడు చి. శ్రీధరమల్లె వచన్ శ్రీ అన్విత్ అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు మంటగలసి పోతున్న తరుణంలో మన దేశానికి చెందిన వారు విదేశాలకు ఏగినా మనం పుట్టిన గడ్డను మరచి పోకుండా భారతీయ సంస్కృతిని ప్రతిబించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత




**జగ్గయ్యపేట, నవంబర్ 29, మేజర్ న్యూస్:** పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఉక్కు కళా వేదికలో స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాసభ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు చేయూతనిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రతిభావంతులకు వివిధ కంపెనీల అధికారులతో మాట్లాడి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్స్ కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, కర్లపాటి శ్రీనివాసరావు, శ్రీనివాసులు ఉమామహేశ్వరరావు, విజయలక్ష్మి, కరణం లుగేంద్ర పిళ్లై తదితరులు పాల్గొన్నారు.



# మన జగ్గయ్యపేటలో జీతెలుగు మెగా ఈవెంట్..

### జీ తెలుగువారి పెళ్లిసందడి ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు




**విజయవాడ, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** నిత్యం వినోదాత్మక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు బుల్లితెర అభిమానులకు అరుదైన కానుక అందిస్తోంది. తమ అభిమాన సీరియల్ తారలను ప్రత్యక్షంగా కలిసే అద్భుత అవకాశం కల్పిస్తోంది. ఆరంభం నుంచే ఆసక్తికరమైన కథ, ఆకట్టుకునే మలుపులతో కొనసాగుతున్న జీ తెలుగు సీరియల్స్ చిరంజీవిలక్ష్మీసౌభాగ్యవతి, కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ నటీనటులతోపాటు ఇతర నటీనటులు ఈ నెల 30న(శనివారం) మన జగ్గయ్యపేటలో నిర్వహించనున్న జీ తెలుగువారి పెళ్లి సందడి.. కార్యక్రమంలో పాల్గొనేందుకు రాబోతున్నారు. ఇక ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్లు రవి, రీతూ చౌదరి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనుండగా, ప్రముఖసంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, పల్సర్ బైక్ రమణ, పలువురు జీ తెలుగు నటీనటులు సందడి చేయనున్నారు. జగ్గయ్యపేటలోని గంటల శకుంతలమ్మ కాలేజ్ గ్రౌండ్ వేదికగా శనివారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుంచి జీతెలుగువారి పెళ్లిసందడి పేరున ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరగనుంది. ఇక ఈకార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట ప్రేక్షకులకు జీ తెలుగు మరో సర్ప్రైజ్నిఅందించనుంది. ఇందులో భాగంగా మీ టీవీలో 'జీతెలుగు' ఛానల్చూస్తూ సెల్ఫీతీసి 7032904615 నెం.కి వాట్సాప్ చేస్తే మీ అభిమానతారలు నేరుగా మీ ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీ తెలుగు తారలు తమ అభిమానులతో కలిసిపలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం సెల్ఫీ తీసుకుని పంపించిన కొందరు అభిమానులఇళ్లను సందర్శించి వారితో ముచ్చటించి సాయంత్రం ఐదు గంటలకు వేదిక వద్దకు ఊరేగింపుగాబయలుదేరుతారు. అభిమానుల కోలాహలంతో సందడిగా సాగనున్న ఈ కార్యక్రమంలో చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ నుంచి లక్ష్మి(మాహి గౌతమి), మిత్ర(రఘు), కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ నుంచి కనకమహాలక్ష్మి(యుక్త మల్నాడ్), విష్ణు విహారి(జైధనుష్)తో పాటుఇతర నటీనటులు పాల్గొని సందడి చేయనున్నారు. అంతేకాదు ఈ వేదిక నుంచి ప్రముఖ సంగీతదర్శకుడు ఆర్పీ పట్నాయక్, సింగర్ పల్సర్ బైక్ రమణ, డ్రామా జూనియర్స్ ప్రేక్షకులను అలరించనున్నారు. బుల్లితెరపై నటనతోఅలరిస్తున్న జీ తెలుగు తారలు తమ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపేందుకువచ్చేస్తున్నారు. మరి మీరూ జీ తెలుగు నిర్వహిస్తున్న మెగా ఈవెంట్ జీ తెలుగువారిపెళ్లిసందడి కార్యక్రమంలో పాల్గొని మీ అభిమాన తారలను నేరుగా పలకరించే అవకాశంపొందండి.

## అమెజాన్‌లో జయశ్రీ రాజగోపాలన్ సుస్థిరత ప్రయాణం



**విజయవాడ మేజర్ న్యూస్ :** అమెజాన్ ప్రైమ్ వీడియో, స్టూడియోస్ కోర్ టెక్‌లో సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మేనేజర్ జయశ్రీ రాజగోపాలన్ వైకల్యం ఉన్నప్పటికీ, వ్యక్తిగా ఆమె ప్రయాణానికి సంబంధించిన అనుకూలత, స్థితిస్థాపకత ప్రాముఖ్యతను చాటి చెబుతోంది. తమిళనాడులోని తిరుచ్చికి చెందిన జయశ్రీ స్టార్‌గార్డ్ వ్యాధితో జన్మించింది. వైకల్యం ఉందని ఆమె జీవితంలో ఎన్నడూ వెనుకంజ వేయలేదు. ట్రిచీ ఎన్ఐటీ నుంచి బీ–టెక్‌ని పూర్తి చేసిన ఆమె, శాన్ జోస్‌లోని కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీలో ఎంఎస్ పూర్తి చేసింది. టెలికాం అప్లికేషన్‌లలో 16 ఏళ్ల నైపుణ్యంతో, 2016లో అమెజాన్‌లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మేనేజర్‌గా చేరడంతో ఆమె కెరీర్ కొత్త శిఖరాలకు చేరుకుంది. జయశ్రీ ప్రయాణంలో పలు సవాళ్లు ఎదురయ్యాయి. ఆమె దృష్టిలోప సమస్యలు 2020లో మరింత తీవ్రం అయ్యాయి. పెద్ద ఫాంట్ సెట్టింగ్ చేసుకున్నప్పటికీ చదవడం కష్టమయ్యేది. సర్దుబాటు చేసుకునేందుకు ఆరు వారాల విరామం తీసుకుని తిరిగి వచ్చినప్పుడు, ఆమెకు మేనేజర్ స్థిరమైన, తిరుగులేని మద్దతును అందించారు. ఉద్యోగుల కోసం అమె జాన్ ఇండియా పర్సన్స్ విత్ డిజేబిలిటీస్ అనుబంధ సమూహంలో క్రియా శీల సభ్యురాలుగా, వైకల్యం ఉన్న వ్యక్తులను శక్తివంతం చేసే సాంకేతిక తలు, సపోర్ట్ సిస్టమ్‌ల గురించి అవగాహన పెంచడానికి జయశ్రీ పనిచేస్తున్నారు.

## ఎన్టీఆర్ కటౌట్‌కు నివాళులర్పించిన అభిమానులు



**నందిగామ, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** 29, 11, 1984 సంవత్సరము ఇదే రోజున, నందిగామలో వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర విడుదల సందర్భముగా అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ పెద్ద కటౌట్‌తో పూల పల్లికి మీద డప్పుల మేళాలతో టపాకాయలు బాంబులతో పెద్ద ఊరేగింపుగా ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఉత్సాహంతో ఎన్టీఆర్ జిందాబాద్ అని నినాదాలతో రంకులేస్తూ పురవీధుల్లో పిక్కటిల్లేటట్లు గంభీరంగా స్లోకన్సిస్తూ తిరిగారు. అప్పటి తీపి గుర్తులు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నాను. ఆనాడు నాతోపాటు నందిగామ గని పబ్బతి కృష్ణ సుబ్రహ్మణ్యం నాగేశ్వరరావు వీరమాచినేని బసవయ్య, పూజారి చిన్న, షేక్ లాలాసాహెబ్ తాటి సాంబశివరావు షేక్ మేరా, దర్శిసుబ్బారావు, జెమిని సుబ్బారావు, ఉన్నం నాగేశ్వరరావు పఠాన్ షఫీ కరెంటు గురుమూర్తి,బాల సరస్వతి పటాన్ అహ్మద్, పరశ ప్రసాద్, అనా సాగరంటిబి. ఆర్టిస్ట్ ప్రసాద్ నల్లమల్లి నరసింహారావు దాసరి పెద్దకోటయ్య, నగరికంటి వెంకటేశ్వరరావు మారం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం



**జి కొండూరు మేజర్ న్యూస్ :** గొల్లపూడి గ్రామానికి చెందిన చలవాది భాస్కరరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గొల్లపూడి తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం గొల్లపూడిలో ఆయనను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, నర్రా వాసు, నూతులపాటి నారద, బొర్రా తిరుపతిరావు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శివాలయంగా పేరొందిన శ్రీ రాజ రాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారిని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక బహుళ చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు ఘంటసాల పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహికంగా లింగాష్టకం పారాయణం చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నాభిషేకంతో విశేషంగా అలంకరించారు.



### అల్పపీడన ప్రకటనతో వరి రైతుల ఆందోళన

**నందిగామ, నంబర్ 29, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు కోస్తాంధ్రలో ఒక మాదిరి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో నియోజకవర్గంలోని వరి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కోతకు వచ్చినప్పటికీ యంత్రాల కొరత ఏర్పడడంతో చాలా వరి పొలాలు పంట పొలాలలో అంతే ఉన్నాయి మరి కొందరు వరి పొలాలు కోసినప్పటికీ వడ్లు ఎండడానికి కల్లాలలో పోసి ఉన్నారు. కనీసం కల్లాలలో పది రోజులు పాటు ధాన్యం ఉండాల్సి ఉన్నది అందువలన వర్షాలు కురిస్తే కోసిన పంట చేతికి రాదేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అలానే ఇప్పటికి కోయని వరి పొలాలు పండిన పంట చేతికి అందదేమోనని పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే అవకాశాలు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అల్పపీడనం వలన వర్షాలు కురిస్తే ఉభయ కృష్ణ జిల్లాల్లో వరి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

### 700 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం





**కృత్తివెన్ను నవంబర్ 29 మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పోడు గ్రామం లోని సముద్ర తీర ప్రాంతంలో నాటు సారా శిబిరంపై శుక్రవారం ఎస్ఐ ఏ పైడి బాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం అక్రమంగా నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలోనే సరుగుడు తోటలలో ఇద్దరు వ్యక్తులు నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచార రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేసి సుమారు 700 లీటర్ల బెల్లపు ఊటను 20 లీటర్ల నాటు సారాను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు వివరించారు. నాటు సారా తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఏ పైడి బాబు హెచ్చరించారు.

### మనకోసం మనం ట్రస్ట్ కు విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి విఆర్కె.నగర్ మాజీ అధ్యక్షులు కొల్లిపర మధు తన 67వ పుట్టినరోజు సందర్భంగా 'మనకోసం మనం' ట్రస్టుకు రూ.10 వేలు విరాళం అందించారు. ఈ మొత్తాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లి రథ సారధి డాక్టర్ డీఆర్కే.ప్రసాద్‌కు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వరద హరిగోపాల్, మౌనిక పాల్గొన్నారు.

### శ్రీ జలశ్వర స్వామికి ఘనంగా అన్నాభిషేకం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాలలో వేంచేసి ఉన్న శ్రీ బాల పార్వతీ సమేత జలదీశ్వర స్వామికి కార్తీకమాసం సందర్భంగా అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల వేద ఘోషానడుమ అత్యంత వైభవంగా దేవాలయ ప్రధాన అర్చకులు చావాలి కృష్ణ ఆధ్వర్యంలో అనేకమంది వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించబడినది. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని అన్న సమారాధా కార్యక్రమాలు విజయవంతం చేశారు.

## మైలవరంలో ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

### శాసనసభ్యులు కృష్ణప్రసాదు పిలుపు మేరకు సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొంటున్న ఎమ్మెల్యే శ్రేణులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం, మంత్రినారా లోకేష్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మైలవరం నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో చురుగ్గా పాల్గొంటున్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో శుక్రవారం జరిగిన తెదేపా సభ్యత్వ నమోదు ప్రత్యేక శిబిరంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, నర్రా వాసు, నూతులపాటి నారద, బొర్రా తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024, అక్టోబర్ 26 నుంచి ప్రారంభమైనదన్నారు. మన తెలుగుదేశం పార్టీసభ్యత్వాలలో రికార్డు సృష్టించేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు. టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం ఇస్తున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి, గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ యూత్ కాంగ్రెస్ యువత భవిష్యత్తు కోసం నౌకరీ దో నషా నహి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఇండియన్ యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలు ఇంచార్జ్ మమతా నాగిరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోనల్ ఇంచార్జ్ తోడేటి సందీప్ విచ్చేశారు ఈ సమావేశంలో లక్కరాజు రామారావు మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ యువత భవిష్యత్తు కోసం నౌకరీ దో నషా నహి అనే కార్యక్రమాన్ని తీసుకున్నారని, దేశంలో రాష్ట్రంలో మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని అన్నారు. అలాగే యువజన కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ మమతా నాగిరెడ్డి మాట్లాడుతూ శక్తి అభియాన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో రాజకీయాలపై ఆసక్తి కలిగిన మహిళలకు చాలా మంచి అవకాశం కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా మహిళలు రాజకీయాల్లోకి రావడం ఈ దేశానికి ఎంతో మంచి చేస్తుందని అన్నారు. అలాగే మచిలీపట్నం అసెంబ్లీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు అలాగే యువజన కాంగ్రెస్ తీసుకున్న కార్యక్రమాలు ఈ దేశంలో ఉన్న యువతకు మంచి చేస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం యువజన కాంగ్రెస్ నాయకులు, కే రామచంద్రరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రామ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు కృష్ణ, నల్లబోతుల శామ్యూల్, మట్ట దత్తుడు, చిలుకోటి ప్రసాద్ మహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత బొర్రా కిరణ్



**జి.కొండూరు మేజర్ న్యూస్:** కొండపల్లి మునిసిపాలిటీ ప్రధాన సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన బొర్రా కిరణ్, సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రధానంగా పట్టణ పురపాలిక పాలకవర్గ ఎన్నిక గురించి, అలాగే ఇరుకుగా వున్న కొండపల్లి ప్రధాన రహదారి విస్తరణ గురించి వారితో మాట్లాడగా, వారు త్వరలో ఒకసారి కొండపల్లి పర్యటించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం పార్టీ స్థానిక కార్యాలయంలో బొర్రా కిరణ్ మాట్లాడుతూ కొండపల్లి మునిసిపాలిటీ ఏర్పడి సుమారు 3 సం లు కావస్తున్నా ఇప్పటి వరకు పాలకవర్గం లేకపోవటం కొండపల్లి ప్రజల దురదృష్టమని అన్నారు.అలాగే కొత్త ప్రభుత్వం రాగానే పాలకవర్గం వస్తుంది అని ఆశాభావంతో వున్నా ఇప్పటిలో నెరవేరేటట్లు లేదని, అభివృద్ధి కుంటుపడుతుంది అని ప్రజలు బాధ పడుతున్నారని అన్నారు. పారిశ్రామికంగా, టూరిజంగా అభివృద్ధి చెందుతున్న ఈ కొండపల్లి మున్సిపాలిటీ లో ప్రధాన రహదారిని విస్తరించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని, అలాగే ఎప్పుడో ఆనాటి జనాభా ను దృష్టిలో పెట్టుకొని కొండపల్లి ప్రధాన రహదారిని 20 ఏళ్ల క్రితం వేశారని ఆయన దృష్టికి తెచ్చామన్నారు. పెరిగిన జనాభాకు తగ్గట్టు వాహనాలు పెరిగాయని, ఇరుకుగా వున్న ఈ రహదారి లో నిత్యం ప్రజలు ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నట్లు తెలిపామన్నారు. పట్టణ పురపాలికగా మారిన నేపథ్యంలో నాలుగు వరుసల రహదారిగా విస్త రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఓటు బ్యాంకు పోతుందన్న ఉద్దేశంతో ఏ ప్రజాప్రతినిధి దీనిపై దృష్టి సారిం చడం లేదని,పురపాలికకు ప్రత్యేక నిధులు కేటాయించి విస్తరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ జిల్లాధ్య క్షుడు బొర్రా కిరణ్ ప్రభుత్వాన్ని, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ను కోరారు.

## చంద్రబాబు పాలనలో రహదారులు అభివృద్ధి

### చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** శుక్రవారం చల్లపల్లి నుంచి వెంకటాపురం గ్రామ సమీపం వరకూ ఉన్న రోడ్డు అభివృద్ధి పనులను ఆర్.అండ్.బీ శాఖ డీఈఈ రమేష్ పర్యవేక్షణలో చేపట్టారు. రూ.53 లక్షలతో చేపట్టిన ఈ పనులను సర్పంచ్ కృష్ణకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అత్యంత సమస్యాత్మకంగా ఉన్న ఈ రోడ్డు కారణంగా రెండు విద్యాసంస్థలకు వచ్చే వేలాది మంది విద్యార్థులు, మోపిదేవి మండల పరిధిలోని పెద్దకళ్ళేపల్లి, వెంకటాపురం, శివరామపురం, అయోధ్య, టేకుపల్లి, మెరకనపల్లి పరిసర గ్రామాలకు చెందిన ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే వారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన నేపథ్యంలో చల్లపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి ఉన్న పెద్దకళ్ళేపల్లి రోడ్డు వెంకటాపురం గ్రామం వరకూ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దీనికి తోడు ఈ రోడ్డులో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ నిధులు రూ.లక్షా ఆరు వేలు వెచ్చించి డ్రైనేజీ నిర్మించినట్లు తెలిపారు. రోడ్డు సమస్య పరిష్కారం కోసం నిధులు కేటాయించిన రాష్ట్ర ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డికి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, జనసేన పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, అడపా రవి పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ కాయిన్ ఎక్స్పో- 2024 కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీధర్ సి.సి.ఈ. సంస్థ ఆధ్వర్యంలో ది.29.11.2024వ తేదీ నుండి ది. 01.12.2024వ తేదీ వరకు మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన ఇంట ర్నేషనల్ కాయిన్ ఎక్స్పో–2024(ఇంటర్నేషనల్ కరెన్సీ ఎగ్జిబిషన్). ఈ కార్య క్రమానికి శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్య అతిధిగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం వివిధ దేశాలకు చెందిన స్టాంప్స్, అన్ని లోహాలకు చెందిన కాయిన్స్ ఉన్నాయి. ఫోటో శతాబ్దం నుంచి 2024 వరకు భారతదేశంలో ముద్రితమైన నాణ్యములను, బ్రిటిష్ ఇండియా రిపబ్లిక్ ఇండియా, స్వతంత్ర రాజ్యాలకు సంబం ధించిన కరెన్సీ, అన్కటేడ్ నోట్స్, పేపర్ కరెన్సీ, పాలిమర్ కరెన్సీ, 120 దేశాలకు చెందిన కాయిన్స్, వివిధ రూపాల్లో ముద్రితమైన కాయిన్స్, ప్రపంచంలోనే అతిపెద్ద, చిన్న మలేషియా కరెన్సీ నోట్, గోల్డెన్ సిల్వర్ నోట్స్, ఫైబర్ కాయిన్స్, హిందూ దేవుళ్ళతో విదేశాలు ప్రింట్ చేసిన వెండి కాయిన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.... ముందుగా ఈ ఇంటర్నేషనల్ కాయిన్ ఎక్స్పో–2024 నిర్వాహకులు అయిన శ్రీధర్ సి.సి.ఈ. సంస్థ కొమ్మూరి శ్రీధర్ని అభినందించారు, ఇటువంటి కాయిన్స్లను ఒకే చోట చూడడం చాలా ఆనందంగా ఉందని, ఈ మూడు రోజులలో విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ ఇంటర్నేషనల్ కాయిన్ ఎక్స్పో చూడాలని, ముున్ముందు ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేసి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని తెలియజేసారు.



# ధ్యాన శివునికి, దత్తాత్రేయ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు








**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక మాసం ముగింపు సందర్భంగా శుక్రవారం మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం 5 గంటలకు పరమేశ్వరునికి పంచహారతులు ఇచ్చారు. మహిళలు భారీగా పాల్గొని పరమేశ్వరుని దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మల్లన్న స్వామికి నక్షత్ర హారతి, త్రిశూల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. గోవర్ధన శాస్త్రి, వాసుదేవాచార్యులు, మహేష్ నమకం, చమకం, స్త్రీ సూక్తం, పురుష సూక్తం పారాయణ చేసి భక్తులను పరవశింప చేశారు. ధ్యాన శివునికి జరిగిన అభిషేకం, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ప్రక్కనే అవుదంబరీ వృక్షం (అత్తిచెట్టు) దగ్గర బ్రహ్మ విష్ణు మహేశ్వరుల స్వరూపం అయిన శ్రీ దత్తాత్రేయ స్వామిని పూజించారు. చాలా ముచ్చట గొలిపే దేవాలయ ప్రాంగణంలో కొలువు దీరిన ధ్యాన శివుడు, శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె కుమార్ శర్మ, సహాయకులు రాజేశ్వర్, వాసుదేవాచార్యులు, గోవర్ధన శాస్త్రి, శంకర మల్లిఖార్జున శర్మ తదితరులు స్వామి వారి అభిషేకం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కోకా క్రిష్ణయ్య, చంద్రకళ దంపతులు, కొప్పిశెట్టి సూర్యనారాయణ మూర్తి, విష్ణు చక్రమ్మ పలువురు భక్తులు పాల్గొన్నారు.

# తన పాపను తనకు అప్పగించాలని తండ్రి ఆవేదన



**విజయవాడ మేజర్ న్యూస్ :** తన భార్య వద్ద ఉన్న పది సంవత్సరాల కూతురు కీర్తన శ్రీ ని కాపాడవలసిందిగా యనమలకుదురుకి చెందిన తండ్రీ కానూరు గౌరీ శంకర్ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో కడపలో భావన యామిని అనే మహిళతో ప్రేమ వివాహం జరిగిందని అన్నారు. 2016లో విజయవాడలోని యనమలకుదురులో నివాసముంటున్నట్లు వివరించారు. యామిని తల్లిదండ్రులు స్థానికంగా విజయవాడ వాసులు కావడంతో తమను కూడా వారి వద్ద ఉండాలని విన్నవించడంతో అప్పటినుండి వారి వద్ద నివాసముంటున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తమ భార్య,భర్తల మధ్య చిన్న చిన్న విభేదాలు మొదలయ్యాయని ఉద్దేశపూర్వకంగా తనను అనుమానిస్తూ గొడవలు మొదలు పెట్టిందన్నారు. అనంతరం తనపై ఉద్దేశపూర్వకంగా కేసులు బనాయించిందని అన్నారు. విడిపోవడానికి గాను 40 లక్షల రూపాయలు డిమాండ్ చేసిందన్నారు. 2012 మా వివాహం జరిగింది. 2013 నుండి 2016 వరకు మేము కడపలో కాపురం చేసాము. అప్పటివరకు చాలా ఆనందంగా ఉండే వాళ్ళం 2016 విజయవాడ వచ్చేసాం విజయవాడ వచ్చినప్పటి నుంచి తన ప్రవర్తనలో మార్పులు ఏర్పడినాయి బొప్పన.పవన్, అనే వ్యక్తితో మెసేజీలు వాట్సాప్ లో చేస్తున్నప్పుడు నేను అడిగాను తమ్ముడు అని చెప్పింది. దాని తర్వాత 2017 లో రఘు అనే వ్యక్తితో వాట్సాప్ లో ఫ్యామిలీ ఫోటోలు రాత్రి 11 తర్వాత షేర్ చేయడం నేను గమనించి హెచ్చరించాను. 2018 లో యామిని చైతన్య స్కూల్లో పనిచేస్తున్న సమయంలో ప్రసాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి తన ప్రవర్తనలో మార్పులు వచ్చాయి. ప్రసాద్ అనే వ్యక్తితో వాట్సాప్ లో అశ్లీల కరమైన ఫోటోలు షేర్ అయ్యాయి 2019 నుండి యామిని ఒక్కొక్కరిని పరిచయం చేసుకుంటూ ఫేస్ బుక్ లో నెంబర్ ని అందరికీ ఇచ్చి వాళ్లతో చాటింగ్ చేస్తుంది. ఆ విషయాన్ని వాళ్ళ తల్లిదండ్రులకి ఎన్నిసార్లు చెప్పినా నా మాట వినలేదు 2020 నుండి యామిని పాత స్నేహితుడు తో వివాహేతర సంబంధం కొనసాగించడం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలోనే అనేక మందితో వివాహహేతర సంబంధాలు కొనసాగిస్తుందని, వారినీ తన కూతురితో డాడీ,అంకుల్ అని పిలిపిస్తుందన్నారు. కనుక తను ఎక్కువ మందితో అక్రమ సంబంధం పెట్టుకోవడం వల్ల నా పాపకి ప్రాణహాని ఆలనా పాలన కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో తన భార్య బయటకు వెళ్లిన సమయంలో పాపకు ఒంటరిగా ఉండటం వలన పాపకు రక్షణ కరువైందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎదిగే వయసులో ఉన్న తన పది సంవత్సరాల కూతురికి రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వాపరాలు పరిశీలించి తన భార్యనుండి తన బిడ్డని కాపాడి తనకు అప్పగించాలని తనకు తన బిడ్డకు న్యాయం చేయాలని మీడియా ముఖంగా పోలీసు వారిని వేడుకొన్నారు.

## మెగా జాబ్ మేళాను సందర్శించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** పట్టణంలో ముక్త్యాల రోడ్డులో గల లైఫ్ సైన్స్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్, స్వీడాఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పిఏసి టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ జాబ్ మేళా కార్య క్రమంలో మెడ్ ప్లస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్స్ ప్రైవేట్ లిమి టెడ్ అను రెండు కంపెనీలు వారు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కృషి చేస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, రాజు, తులసి, మెడ్ ప్లస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య





**జగ్గయ్యపేట,నవంబర్ 29, మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన – 2024 స్పోర్ట్స్ మీట్ ను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ అనుకున్న లక్ష్య సాధన దిశగా విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. పట్టుదలతో శ్రమిస్తే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోగల ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు.

## జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన విష్ణుప్రియ



**నందిగామ, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ హాల్లో నవంబర్ 27 నుంచి జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పుప్పాల విష్ణుప్రియ సత్తా చాటింది. జూనియర్ బాలికల విభాగంలో విష్ణు ప్రియ బంగారు పథకం సాధించి జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఎన్టీఆర్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇక్కడ జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 2వ తేదీ నుండి బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగరంలో జరగబోయే జాతీయ ఫెన్సింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకి ప్రాతినిత్యం ఊహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు ప్రియ నీ ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ ఒలంపిక్ సంఘ సభ్యులు నాగరాజు, అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు గోగులముడి విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి కఠోర సాధన చేస్తూ రాష్ట్ర ఫెన్సింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారం పథకం కైవసం చేసుకోవడం తన కృషి పట్టుదలకు తగిన ఫలితం వచ్చిందని, అలాగే జాతీయ పోటీలలో కూడా విజేతగా తిరిగి రావాలని విజయ్ కోరారు.



## విశేష అలంకరణలో లక్ష్మీ నరసింహ స్వామి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కార్తీకమాస పర్వదినం పురస్కరించుకుని గాలి గోపురం ఆలయ ఆవరణలో గల గీతా మందిరంలోని లక్ష్మీ నరసింహ స్వామికి ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. కార్తీక బహుళ చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేకంగా అలంకరించి, పూజలు అభిషేకాలు జరిపించి,స్వామి వారి శాంతి కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దివి నరసింహామూర్తి తీర్థ ప్రసాదాలను వితరణ చేయగా స్వామి వారి ఆశీస్సులను అందజేశారు

## వైభవంగా లక్ష్మీనరసింహుని శాంతి కల్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** స్థానిక గీతా మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి కార్తీక బహుళ చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్వామివారికి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. బెజవాడ ధన సురేష్ దంపతులతో పాటు 50 మంది దంపతులు పాల్గొనగా కన్నుల పండుగగా శాంతి కళ్యాణం జరిపించారు. ఆలయ అర్చకులు తమ్మి రిస ఆనందకుమార్ దీవి రగులు కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. తొలుత స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేయగా దాదాపు 12 మంది అన్న ప్రసాదాల స్వీకరించారు.

## శివ కళ్యాణంలో విక్కుర్తి శ్రీనివాస్ దంపతులు



**కోడూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోటుమీద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం వద్ద శివ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస్ దంపతులను పోటుమీద గ్రామస్తులు ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పెద్ది భాస్కరరావు, మాచర్ల భీమయ్య, మాజీ ఎంపీటీసీ బడే వీర బాబు, మాజీ సర్పంచ్ వేమూరి ప్రభాకర రావు, నాగం బాపయ్య, పరిసే నాగమల్లేశ్వరరావు, కడవకొల్లు పూర్ణచంద్రరావు, కడవకొల్లు రమేష్, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీను, బొప్పన రమణ, భూపతి నాంచారయ్య, బర్మా బుజ్జి, రేపల్లె ప్రతాప్, ముసలయ్య, రాము, గోపి, బలరాం పాల్గొన్నారు.

## వరి పంటను గిట్టుబాటు ధరకు రైతులు విక్రవించుకోవాలి



**జగ్గయ్యపేట,నవంబర్ 29, మేజర్ న్యూస్ :** మండలంలో అనుమంచిపల్లి గ్రామంలో శుక్రవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరి పంట కోసి పంటను రైతులు తేమ లేకుండా చూసుకోవాలన్నారు.పంటను సరైన గిట్టుబాటు ధరకు విక్రవించుకోవాలని ఆయన అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి ఎటువంటి ఇబ్బందులు వారు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్, జగ్గయ్యపేట తహశీల్దార్ ఇంచార్జ్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఘన సన్మానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శ్రీరామ్ సంస్థ తరపున మోటివేషనల్ కార్యక్రమాన్ని కృష్ణా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి నిర్వహించారు. సభాధ్యక్షులు రామ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ దేశానికీ గొప్ప నాయకుల అవసరం ఉందని అన్నారు. అలాగే మన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నాయకత్వ లక్షణాలను వివరిస్తూ కృష్ణా జిల్లాలో పనిచేసినటువంటి కలెక్టర్లలో ఉత్తమ కలెక్టర్‌గా పేరును గడించారని, వీరు జిల్లాకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. అతిధిగా విచ్చేసిన శరత్చంద్ర జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్రాసిన పుస్తకం ఎథిక్స్, ఇంటిగ్రిటీ, ఆప్టిట్యూడ్ ఫర్ సివిల్ సర్వీసెస్ పరీక్షలుబి అనే పుస్తకం గురించి మంచి ఉదాహరణలతో పిల్లలకి 2 వ ఎడిషన్, 3 వ ఎడిషన్ ని కంపేర్ చేసి క్లుప్తంగా వివరించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ తాను ఈ పుస్తకం పుస్తకం రాయడం ఎలా జరిగింది? పుస్తకం కంటెంట్ ని సోదాహరణంగా వివరిస్తూ విద్యార్థుల మనసులను హత్తుకునేలాగా ప్రసంగించారు. తాను రాసిన ఈ పుస్తకాన్ని మంచి ఉదాహరణలతో వివరించారు. తద్వారా కాన్సెప్ట్ బాగా కనెక్ట్ అవుతుందని తెలియజేశారు. కలెక్టరుగా తాను ఎలా అయ్యాను? అంటే చేసిన తప్పులు సరిచేసుకుని మరల ఆ తప్పులను చేయకుండా ఉండడం వల్లనే అని, అదే తనను ఈ స్థాయికి బాలాజీ అన్నారు. పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.జీవితంలో ప్రతి విషయం సరైన సమయంలో చేయాలని కోరారు. విద్యార్థుల మొబైల్ వాడకం తగ్గించాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులకు ఉపయోగపడే పనిని కృత నిశ్చయంతో చేయండి అని కలెక్టర్ డీకే బాలాజీ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుడమేరు వరద బాధితులకు సహాయం చేసిన మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులకు కలెక్టర్ చేతులు మీద గా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శ్రీరామ్ నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, కెమిస్ట్రీ కింగ్ డివిఆర్, స్టార్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ అయ్యప్ప స్వామి, ముదిగొండ శాస్త్రి, స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం. ఎల్. ఆదిత్య, ఎంవి బసవేశ్వర రావు, శరత్చంద్ర,ఎస్ ఉష, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తమిరిశ సర్పంచ్ కుల ధృవీకరణ పత్రంపై విచారణ చేపట్టిన ఉన్నత అధికారులు



**నందివాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తమిరిశ గ్రామ సర్పంచ్ తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలపై పోటీ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. తమిరిస గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో మల్లీశ్వరి, మండల ఈవోపీఆర్డి భాష విచారణ చేశారు. ఫిర్యాదుదారురాలు కారే వెంకట రమణమ్మ నుండి.. సర్పంచ్ వాస్తవ కులానికి సంబంధించిన పత్రాలు పరిశీలించారు. విచారణ వివరాలను ఎంపీడీవో మల్లేశ్వరి మీడియా మాట్లాడుతూ ఫిర్యాదురాలు కారే వెంకటరమణమ్మ.. ప్రస్తుత సర్పంచ్ తప్పిట ధనలక్ష్మి కులం రికార్డుల్లో బి.సి.సి ఉన్నట్లు ఆరోపించారు. బీ.సీ.సీ అయిన ధనలక్ష్మి.. ఎస్సి కోటాలో సర్పంచ్ గా పోటీ చేసే అర్హత లేదని ఫిర్యాదు చేశారు. ప్రస్తుత సర్పంచ్ తప్పిట ధనలక్ష్మి తప్పుడు కులధృవీకరణ పత్రాలు సమర్పించారని వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. ఇరువర్గాల నుండి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను స్వీకరించామన్నారు. ఫిర్యాదుదారుడు అందించిన స్కూల్ రికార్డులను పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ కార్యాలయం నుండి జారీ అయిన సర్పంచ్ కుల ధ్రువీకరణ పత్రంపై తాసిల్దార్ వద్ద నివేదిక కొరతామన్నారు. విచారణ పూర్తి నివేదిక కలెక్టర్ కు అందించిన తర్వాత కలెక్టర్ తుది నిర్ణయం తీసుకుంటారని ఎండిఓ మల్లీశ్వరి వెల్లడించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్డి భాషా మీడియాతో మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కుల ధ్రువీకరణపై..వచ్చిన పిటిషన్ నిమిత్తం నేడు విచారణ చేపట్టామన్నారు. ఫిర్యాదుదారుల వద్ద నుండి ధ్రువీకరణ పలు పత్రాలను స్వీకరించామన్నారు. తుది నివేదికను కలెక్టర్ అందజేస్తామన్నారు.



## శాస్త్రవేత్తల క్షేత్ర ప్రదర్శన

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కు చెందిన కృషి విజ్ఞాన కేంద్రం, ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం వారి పరిశోధనా ఫలితాలను రైతులకు తెలియజేశారు. పరిశోధనలు క్షేత్ర స్థాయిలో రైతులకు అందించాలనే ప్రధాన ఉద్దశ్యంతో ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం కింద చల్లపల్లి మండలం యార్లగడ్డ గ్రామములో కార్యసమన్వయ కర్త డా. డి. సుధారాణి ఆద్వర్యంలో వరిలో మాని పండు తెగులు యాజమాన్యం పై క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగినది. రైతు పద్ధతి కన్నా ప్రస్తుతం ఆచరించినటువంటి యాజమాన్య పద్ధతులలో సుమారు 15-20 శాతం తెగులు ఉధృతి తగ్గిందని రైతు సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధా రాణి మాట్లాడుతూ ఈ క్షేత్ర ఫలితాలను కృష్ణా జిల్లా వనరుల కేంద్రం తమ శిక్షణా కార్యక్రమములో విరివిగా రైతులకు తెలియచేయాలని సూచించారు. క్షేత్ర ప్రదర్శనను చేపట్టిన సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి, కేవికే సిబ్బంది సస్య పోషణ శాస్త్రవేత్త డా. వెంకటలక్ష్మి, విస్తరణ శాస్త్రవేత్త డా.నవీన్ కలిసి పొలంలో వచ్చే దిగుబడిని సుమారుగా అంచనా వేశారు. రైతు పద్ధతిలో పోలిస్తే నాలుగు బస్తాలు అధికంగా రావొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం సిబ్బంది డిడిఏ జ్యోతి రమణి, ఏడిఏ శ్రీనివాస్, ఏవో పద్మజ, వి ఏ ఏ దైవిక, రైతులు పాల్గొన్నారు.

# సెలవులు మంజూరుపై నిబంధనలను సడలించాలి



**కంచికచర్ల నవంబర్ 29 మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల వ్యక్తిగత సెలవుల మంజూరులో విధించిన ఆంక్షలు సడలించాలని పి ఆర్ టి యు పత్రిక ప్రధాన సంపాదకులు గడ్డం నారాయణరావు డిమాండ్ చేశారు. సంఘ సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ,కోసూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం కంచికచర్ల వివిధ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల యూనిట్ గా 10 శాతం మించి సెలవులు మంజూరు చేయరాదనే నిబంధన తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. జీవో 70 ప్రకారం సాధారణ సెలవులు, ప్రత్యేక సెలవులను మంజూరు చేసే అధికారం మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెలవు మంజూరు చేసే అధికారం ఉన్నప్పటికీ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సెలవులు మండల విద్యాశాఖ అధికారి నుండి ముందస్తు అనుమతితో సెలవు మంజూరు చేయాలని నిబంధన సరైనది కాదని నారాయణరావు విశదీకరించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఇప్పటికే వివిధ రకాలైన యాప్ల భారంతో ఉపాధ్యాయులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ, ఒకవైపు పాఠశాల పని సమయాన్ని పెంచాలని ఉన్నత అధికారులు చేసే కుయుక్తులతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు.ఇటువంటి అధికారులను ప్రభుత్వం నియంత్రించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించవలసిన డి ఏ బకాయిలు ఎపిజిఎల్ఐ,పీఎఫ్ తదితర బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.12వ పిఆర్సి కమిటీ నియమించేంత వరకు తక్షణమే 30 శాతం అయ్యారు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల క్రిస్టఫర్,దబ్బారి సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి కొనకల్ల రమేష్,ఏ ఎస్ ఎన్ మూర్తి,డి మల్లికార్జునరావు,హనుమత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్వామియే శరణమయ్యప్ప అంటూ వందలాది మంది అయ్యప్ప భక్తుల శరణు ఘోషతో అవనిగడ్డ మార్మోగింది. స్థానిక వ్యాపారి కూరాళ్ళ బద్రీ నారాయణ శబరిమల యాత్రను పురస్కరించుకుని గురువారం రాత్రి అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవం నిర్వహించారు. కొమ్మూరు శీను గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా, తిరుపతికి చెందిన చంద్రమౌళి గురు స్వామి నేతృత్వంలో ఏర్పాటు చేసిన పడిపూజ మహోత్సవానికి అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి మండలాల నుండి అధిక సంఖ్యలో అయ్యప్పస్వామి భక్తులు వెయ్యి మంది పైగా పాల్గొనగా పెడనకు చెందిన బాలాజీ ఆర్కెస్ట్రా వారు ఆలపించిన భక్తి గీతాలతో మాల ధరించిన భక్తులు సన్మానించింది. ఆడి పాడారు శీను గురుస్వామి విఘ్నేశ్వర కుమారస్వామి అయ్యప్ప స్వామి వార్లకు అష్టోత్తర శతనామార్చనతో విశేష పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి వారిని సుందరంగా అలంకరించారు అనంతరం బద్రీనాథ్ నారాయణ తల్లిదండ్రులకు పాదపూజ అనంతరం గురువులను సత్కరించే కార్యక్రమం ఏర్పాటు చేయగా చంద్రమౌళి గురు స్వామి బద్రీ నారాయణకు గురూపదేశం చేసి గురు మాల వేసి దీవించారు ఈ సందర్భంగా అయ్యప్ప మాల ధరించి 18 సంవత్సరాల పైబడి శబరి మల వెళ్లిన వారికి పీఠం గురు స్వాములకు దుశాలువా పూలమాలతో సత్కరించారు దివిసీమ సీనియర్ గురు స్వామి తుర్లపాటి రామ్మోహన్ రావు మాల ధరించిన భక్తులు పాటించాల్సిన విధి విధానాలను తెలియజేశారు.పుట్ట శీను గురుస్వామి మాల ధరించిన స్వాములు శాంతి సహనంతో మెలగాలన్నారు అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్త బృందం అందమైన మండపాన్ని తీర్చిదిద్ది 18 మెట్ల పై అయ్యప్ప స్వామి వారిని ఏర్పాటు చేయడంతో స్వామి వారు నైనానందకరంగా దర్శనమిచ్చారు. నాలుగు మండలాల నుండి అయ్యప్ప, భవాని, శివ, ఆంజనేయ, వెంకటేశ్వర స్వామి మాల ధరించిన భక్తులు వెయ్యి మంది పైగా పాల్గొనగా మరో 600 మంది భక్తులు అయ్యప్ప స్వామివారి శరణాలతో అవనిగడ్డ దద్దరిల్లగా కర్పూరాలను పెట్టి కర్పూరం వెలిగించే సమయంలో మాల ధరించిన 10 అయ్యప్ప స్వామి అరటి డొప్పలపై కర్పూరం పెట్టి వెలిగించడంతో ఆ ప్రాంతమంతా కర్పూర హారతులతో దే దివ్యమానంగా మారింది టపాసులను కాల్చడం ఆకాశదీపాలను వదలడం విశేషంగా ఆకట్టుకుంది ఆర్కెస్ట్రా గురు స్వామి బాలాజీ స్వామి పాడిన భక్తి గీతాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

# మంత్రి మనోహర్ ఆదేశాలు వెంటనే అమలు చేయాలి

### రైతులకు మద్దతు ధర తక్షణం అందించాలి

### ధాన్యం కొనుగోళ్ళపై స్వీయ పరిశీలన చేసిన మంత్రి మనోహరకు ధన్యవాదాలు

### మాజీ ఎమ్మెల్యే డి వై దాస్



**పామర్రు నవంబర్ 29 మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర పౌరసరఫరల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తాజా ఆదేశాలు వెంటనే అమలు చేయాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే డి వై దాస్ జిల్లా అధికారులను కోరారు."కృష్ణాజిల్లా రైతాంగ సమస్యలు- ధాన్యం అమ్మకాల్లో ఎదురవుతున్న సవాళ్లు "పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు సంబంధిత జిల్లా అధికారులకు తాను రెండు రోజుల క్రితం లేఖ రాసినట్టు డి వై దాస్ పేర్కొన్నారు.దీనిపై వెంటనే స్పందించి స్వీయ పరిశీలనకు కృష్ణాజిల్లా వచ్చిన మంత్రి మనోహర్ కు తనతో పాటు జిల్లా రైతుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ పర్యటన సందర్భంగా పామర్రు, గుడివాడ తదితర చోట్ల రైతులను స్వయంగా కలిసిన మంత్రి మనోహర్ అన్నదాతలకు అభయమివ్వడాన్ని అభినందించారు. 17 శాతం తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి జారీ చేసిన ఆదేశాలు పట్ల రైతులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. 25 శాతం మేర తేమ శాతం ఉన్నా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించడం హర్షణీయ మన్నారు. ఆ మేరకు మిల్లర్లు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి ఎలాంటి కోతలు లేకుండా పూర్తిస్థాయిలో మద్దతు ధర అందించాలని కోరారు. జిల్లా అధికారులు ఇందుకు అవసర మైన చర్యలు త్వరితగతిన చేపట్టి అన్నదాతకు న్యాయం చేయాలన్నారు. కొనుగోళ్ళు జరిగిన 24 గంటల్లో రైతులకు నగదు చెల్లింపులతో పాటు మిల్లర్ల బకాయిల విడుదలకు సైతం ఆదేశాలు ఇచ్చిన మంత్రి మనోహర్‌కు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతమైన పర్యవేక్షణ చేపట్టడం రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా డి వై దాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కృష్ణ వాటర్ సరఫరా పైపులైను పనులను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీ శ



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** 50 కోట్లతో కుదప గ్రామం నుండి ఏ కొండూరు వాటర్ సప్లై చేయడం కోసం జరుగుతున్న పైపులైన్ పనులు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం పరిశీలించారు. కుదప వచ్చిన జిల్లా కలెక్టర్ కి ఈ గ్రామం అంతా కూడా కృష్ణ వాటర్ సరఫరా చేయాలని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. కుదప గ్రామంలో కృష్ణ వాటర్ ను పూర్తిస్థాయిలో తాగునీటికి ఇవ్వడం లేదని, గ్రామంలో ఎలాంటి చెడు అలవాట్లు లేని వ్యక్తులు సహితం కిడ్నీ బాధితులు అవుతున్నారని, గ్రామంలో మంచినీళ్లు బోరులో ఫ్లోరైడ్ అధికంగా ఉందని గతంలో అధికారులు తెలియజేశారని, ఫ్లోరైడ్ నీరు త్రాగడం వల్ల గ్రామ ప్రజలు కాళు చేతులు వంకర్లు పోవడం కిడ్నీలు పాడవడం జరుగుతుందని, ఈ విషయాన్ని టీడీపీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి విజయబాబు కలెక్టర్ కు వివరించడం జరిగింది. ఈ విషయం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టిలో కూడా ఉందని ఆయన కూడా అన్ని రకాలుగా సహకరిస్తానని అధికారి యంత్రంగం కూడా ఈ విషయంలో జోక్యం చేసుకొని సహకరించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ గ్రామానికి వాటర్ సరఫరా చేసిన తర్వాతే మిగిలిన గ్రామాలకు వాటర్ తీసుకెళ్తామని నాయకులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె,మాధురి, తహసిల్దార్ జె సుశీల దేవి, ఎంపీడీవో టి కె వి రమణ, పిడిఎస్ డిటి శివ నాగరాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, బలగాని ఏడుకొండలు, చీపు కృష్ణ జక్కుల సుందరం, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## పామర్రు శివాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి

**పామర్రు నవంబర్ 29 మేజర్ న్యూస్ :** పామర్రు శివాలయంలో జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జన సేన పార్టీ ఇంచార్జ్ తాడి శెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పల ఇరుముడి అనంతరం గురుస్వామి నుండి నరేష్ ఆశీర్వాదం అనుకున్నారు. అయ్యప్పల దీక్షా యాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతిభను వెలికితీసేందుకు..

## సలాం నమస్తే గుంటూరు టాలెంట్ షో

### టాలెంట్ షో నిర్వాహకురాలు డాక్టర్ షమ సుల్తానా




**విజయవాడ మేజర్ న్యూస్ :** వచ్చే నెల 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు సలాం నమస్తే గుంటూరు టాలెంట్ షోను నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకురాలు డాక్టర్ షమ సుల్తానా వెల్లడించారు. నగరంలోని ఐఎంఏ హాల్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టాలెంట్ షో పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం, డాక్టర్ షమ సుల్తానా మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించేందుకు సలాం నమస్తే గుంటూరు టాలెంట్ షో వేదికగా నిలుస్తుందన్నారు. గుంటూరు పొన్నూరు రోడ్డులో ఉన్న ఎం కన్వెన్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నృత్యం, ధ్వని, హాస్యం, సంగీతం, సంగీత వాద్య పరికరాలు, ఫ్యాషన్ షో, మెహందీ, పోయట్రీ, ఫన్నీ మెసేజ్ ఒరియేంటెడ్ స్కిట్లలో పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. డిసెంబర్ 1 నుంచి 8 వరకు ప్రాథమిక పోటీలు, డిసెంబర్ 15న సెమీ ఫైనల్స్, డిసెంబర్ 22న ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. మొదటి విజేతలకు రూ. 10వేలు, ఇతర కేటగిరీల విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఔత్సహికులు పేర్లు నమోదు చేసుకునేందుకు 8886466233, 7780747626 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళకు కూటమి నేతల వినతి



**కోడూరు మేజర్ న్యూస్ :** మచిలీపట్నం-కోడూరు మధ్య బస్సు సర్వీసులు కల్పించాలని ఆర్టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావుకు కోడూరు కూటమి నేతలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే మచిలీపట్నం నుండి కేపీటీ పాలెం వరకు బస్సు నడుస్తుందని అదే బస్సు సర్వీసును మరో 5 కిలోమీటర్ల పొడిగించి కోడూరు వరకూ ప్రయాణలకు ప్రయాణ సౌలభ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కోడూరు నుంచి మచిలీపట్నం వెళ్లాలంటే అవనిగడ్డ, చల్లపల్లి మీదుగా చుట్టు తిరిగి 50 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. కోడూరు నుంచి ఉల్లిపాలెం భవాని పురం బ్రిడ్జి మీదుగా మచిలీపట్నం కు కేవలం 25 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుందని అలా చేస్తే జిల్లా వైద్యశాలకు, ఇతర జిల్లా కార్యాల యాలకు వచ్చేవారికి. విద్యార్థులకు సమయంతో పాటు దూరం తగ్గి కోడూ రు మండల ప్రజల చిరకాల కల నెరవేరుతుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో జన సేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు మాజీ నీటి సంఘాల అధ్యక్షులు పూతబోయన సీతారత్న సాయిబాబు, టిడిపి నేత మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు పాల్గొన్నారు.

# సడక్‌బంద్‌లో ఎంఆర్పీఎస్ నేతలపై నమోదైన కేసు కొట్టివేత




## ప్రముఖ న్యాయవాది కాంతారావుకి ధన్యాదాలు తెలిపిన ఎంఆర్పీఎస్ నేతలు

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో భాగంగా గతంలో మంద కృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణ సడక్ బంద్ లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం, గరికపాడు చెక్ పోస్ట్ వద్ద జరిగిన బంద్ కార్యక్రమానికి జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్టిన కేసు నిమిత్తం శుక్రవారం జగ్గయ్యపేట కోర్టుకు హాజరు కాగా కేసు కొట్టివేయడం జరిగిందని ఎంఆర్పీఎస్, ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ తెలిపారు. ఉద్యమ కార్యచరణలో మాపై పెట్టిన కేసును తన బాధ్యతగా స్వీకరించి, మాకు కోర్టులో అన్ని విధాల అండగా నిలిచి, మా తరపు వాదించి కేసు కొట్టేయటంలో ప్రధాన పాత్ర పోషించిన ఒకనాటి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది అన్నేపాక కాంతారావుకి, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆనాడు ఎన్ని నిర్బంధాలు ఎదురైన ఉద్యమ కార్యచరణకు అండగా నిలబడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన తక్కెళ్ళపాడు గ్రామస్తులు పెద్దలు గోపి చిరంజీవికి ఆయన కుమారుడు గోపి రాములుకి, విజయవాడ నుంచి వచ్చిన చప్పిడి కాశి మాదిగకి, పొడిచేటి శ్రీను మాదిగకి ధన్యవాదాలు తెలిపారు.

# పట్టాలిచ్చారు స్థలాలు మరిచారు..

## అదేమని అడిగితే కేటాయించిన స్థలం కోర్టులో ఉందంటున్నారు

## అయోమయంలో లబ్ధిదారులు






**కంచికచర్ల నవంబర్ 29 మేజర్ న్యూస్ :** మాకు పట్టాలిచ్చారు స్థలాలు చూపించలేదని పరిటాల గ్రామానికి చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద లబ్ధిదారులు తమ నిరసన తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ పేరిట మూడు లేఔట్లు 280/1ఎ సర్వే నంబరు లో 470 ప్లాట్లు 375/2 సర్వే నంబరు లో 96 ప్లాట్లు 448/3 సర్వే నంబరు లో 56 ప్లాట్లు లబ్ధిదారులకు నివేశన స్థలాల పట్టాలు మంజూరు చేశారు.ఈ మూడు లేఔట్లలోను పలు రకాల కారణాలతో లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేపట్లేదు. ప్రధాన కారణం నివాసయోగ్యం కాకపోవడమే అని చెప్పవచ్చు.మొదటి లేఔట్ క్వారీలలో గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంగా ఉండటం రహదారి మార్గం లేకపోవడం అది కాక కోర్టు వ్యాజ్యంలో ఈ స్థలం ఉండటంతో లబ్ధిదారులకు పట్టాలిచ్చి స్థలాలు చూపలేకపోయారు.రెండవ లేఅవుట్ అబ్బు రాజు చెరువు సమీపంలో గోతుల మయంగా ఇళ్ల నిర్మాణాలకు అనువుగా లేకపోవడంతో అక్కడికి లబ్ధిదారులు ఎవరు వెళ్లలేకపోయారు. మూడవ లేఔట్‌లో 56 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వగా 50% లబ్ధిదారులు ఇల్ల నిర్మాణాలు చేపట్టారు.మిగతా సగం నిర్మాణాలు చేయాల్సి ఉంది. కానీ దీనికి సంబంధించిన సర్వే నంబరు స్మశాన వాటిక అని రికార్డులో చూపించటం గమనార్హం. లబ్ధిదారులు సంవత్సరాల తరబడి అద్దె ఇళ్లలో మగ్గుతున్నామని వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి వారి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

# జ్యోతిర్లింగ ప్రజ్వలన కార్యక్రమానికి భారీగా తరలి రావాలి





## ధర్మకర్త ఆదూరి హరి నారాయణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తాను పిన్న వయసులో గడిపిన బాపట్ల అంటే తనకు ఎంతో ఇష్టమని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రకటించారు. బాపట్ల సత్య సత్యనారాయణ పురం అగ్రహారం లో వేంచేసియున్న శ్రీ గంగా పర్వత వర్ధనీ సమేత రామ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న విశేష కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సాయంత్రం 5 గంటలకు "జ్యోతిర్లింగ ప్రజ్వలన" కార్యక్రమం జరుగుతుందని ఆలయ ధర్మకర్త ఆదూరి హరి నారాయణ, అర్చక స్వామి ప్రసాద్ స్వామి పేర్కొన్నారు. కార్తీక మాసంలో విశేషంగా స్వామివారికి అభిషేకాలు, పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు. జ్యోతిర్లింగ ప్రజ్వలన కార్యక్రమం గురించి వివరిస్తూ ముఖమండంలో 2001 ప్రమిదలతో జ్యోతిర్లింగాన్ని ఏర్పాటుచేసుకుని కేవలం ఆవునేతితో ప్రమిదలు వెలిగించాలని మరో 9000 ప్రమిదలు నువ్వుల నూనెతో వెలిగించాలని కోరారు. ఉదయం 8 గంటలకు "మన గుడి" కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో సేవకులు పాల్గొనాలని కోరారు. ఉదయం స్వామి వారికి జరిగిన అభిషేక కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త ఆదూరి హరి నారాయణ, ఎల్లాప్రగడ రమణ పాల్గొన్నారు. ధర్మకర్త హరి నారాయణ స్వామి వారికి హారతులు సమర్పించారు. ఈరోజు సాయంత్రం జరిగిన "ఆకాశ దీపం ప్రజ్వలన" కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. బాపట్ల కోనా ప్రభాకరరావు కళాక్షేత్రంలో ఈ రోజు ఉదయం 1500 మంది శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంకు చెందిన దాదాపు 200 మంది సామూహిక సత్యనారయణ స్వామి వ్రతాలలో పాల్గొన్నారని ఆలయ ధర్మకర్త ఆదూరి హరి నారాయణ వెల్లడించారు. పండిత శ్రీమాన్ ముత్తేవి శ్రీనివాస శశికాంత్ యాగ్నీకంలో భావపురి భక్త బృందం, శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు సారథ్యంలో శ్రీ సత్యనారయణ స్వామి వ్రతాలు జరిగాయి.

## పెన్షన్ పంపిణీ నేడే..



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో నవంబర్ 30వ తేదీ శనివారం నాడే పెన్షన్‌ని పంపిణీ చేస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో గల పెన్షన్లన్నీ సకాలంలో అందేటట్టు చూసుకుంటామని, సర్కిల్ వన్ పరిధిలో 20744, సర్కిల్ 2 పరిధిలో 25906, సర్కిల్ 3 పరిధిలో 20721 పెన్షన్ దారులు ఉన్నారని, మూడు సర్కిల్స్ పరిధిలో మొత్తం 67371 పెన్షన్ దారులు ఉన్నారని, నవంబర్ 30 వ తేదీన పెన్షన్ పంపిణి చెయ్యడం మొదలు పెడ్తామని అన్నారు.

## మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలన్నదే కూటమి లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, నవంబర్ 29, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంస్కరణలు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేపడుతున్నారని ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. శుక్రవారం నాడు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సారథ్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు దూసుకెళున్నారన్నారు. మహిళలు వారి స్వశక్తితో నిలదొక్కుకొని ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్ సాధించిన నాడే నిజమైన మహిళా సాధికారత అన్నారు. కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపేట వేస్తున్నట్లు చంద్రబాబు అపార అనుభవం, ముందుచూపు ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ఓ వరం అని తెలిపారు. హైదరాబాదును ఒక మహానగరంగా తీర్చిదిద్ది ప్రపంచం ఏపీ వైపు చూసేలా అభివృద్ధికి బాటలు వేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడు సామాజిక ప్రగతి సాధ్యం అన్నారు. స్కిల్ సెన్సస్ నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలి అన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు ప్రైవేట్‌లోనూ ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, మహిళా పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## రేపు తెలుగు దేశం కార్తీక వన సమారాధన

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని పాత ఎడ్ల గ్రామంలో వన సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కృష్ణ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఉదయం నుండి ప్రారంభమయ్యే వన సమారాధన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్,మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావులతో పాటు జిల్లాలోని పలు హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు విచ్చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని 6 మండల నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై వన సమారాధన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.

**18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.**

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999